తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
25 నవంబర్ 2024
పేజీలు : 08
Follow :

# సర్వే డేటా ఎంట్రీ కీలకం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 24 (జనంసాక్షి)**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద



అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు వెళ్లిన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్త కూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రజా కళాయాత్ర

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 24(జనం సాక్షి ):**

ప్రజా పాలన ప్రజా కళాయాత్ర ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు విస్తృత ప్రచారం ఆదివారం మెదక్ జిల్లా నిజాంపేట మండలం,కామారం మల్లు పల్లి, మిర్జాపల్లి గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆటపాటలతో విస్తృత ప్రచారం గావించారు. ప్రజా పాలన జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు జరిగింది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా ఇప్పటివరకు ప్రజలకు చేరువైన మరియు చేరనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ వివరించారు.రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమంలో ప్రజాపాలన కళాయాత్రతో పల్లె పల్లె తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ సిద్దులు సాంస్కృతి సారధి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి



**మఖ్తల్ నవంబర్ 24 (జనంసాక్షి)**

కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. సతీమణి వాకిటి లలిత జన్మదినం పురస్కరించుకొని తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. మక్తల్ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని నియోజకవర్గ వాసులపై స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. రైతన్నలకు పంటలు సుభిక్షంగాపండి, లాభాలు కురిసి నియోజవర్గం అభివృద్ధి పథంలో నడవాలని కోరుకున్నట్లు తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో కుమారులు వాకిటి అచ్యుత్ రామ్, వాకిటి అమిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సింహగర్జన ఎవ్వరికి వ్యతిరేకం కాదు

### మాల మహానాడు రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఉద్యోగుల సలహాదారులు అనంతయ్య



**నారాయణఖేడ్: నవంబర్ 24 (జనం సాక్షి)**

నారాయణ ఖేడ్ నియోజకవర్గంలో హలో మాల చలో జింకనా (హైదరాబాద్) కార్యక్రమం డిసెంబర్ 1న జరిగే జింకనా గౌడ్ జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఉద్యోగులు సలహాదారు అనంతయ్య అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ అంబేద్కర్ భవనం నిర్వహించిన మాల మాహనాడు వివిధ మండల నాయకులతో సమావేశం నిర్వహించి మాల ఉద్యోగులకు నాయకులకు సలహా సూచనలు చేశారు. నారాయణ ఖేడ్ నియోజకవర్గం నుంచి సుమారుగా5000 మాల సోదరులు తరలి రావాలని వారు సూచించారు. మాలలో ఎదుర్కొంటున్న సమస్యలను కోసం సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని మాలలు అందరూ కలిసి 30 లక్షల మంది ఈ సభకు హాజరవుతున్నారన్నారు. సింహ గర్జన ఎవరికి వ్యతిరేకం కాదని మాలల ఆస్తిత్వం ఆత్మగౌరం కోసం మాలలను ఐక్యం చేయడం కోసం ఈ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై దుష్ప్రచారం చేయడం తగదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తూష తప్పకుండా పాటించి వర్గీకరణ చేస్తే మాలల ఆగేది కాదని, ఆర్ఎస్ఎస్ కుట్ర చేసి ఉద్దేశపూర్వకంగా మాలలపై కొంతమంది కొంతమంది మాదిగ నాయకులతో విషం కక్కిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మానాడు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బీ రాజు మేకల విజయరావు అధ్యక్షులు అందోల్ మల్లేశం నర్సింగ్ రావు అద్వకేట్ నారాయణఖేడ్ నుండి తలారి దేవరాజ్ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు, భీమసేన, మారుతి,రాజ్ కుమార్ తుకారాం, పండరి, నర్సింలు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డి మరణం దురదృష్టకరం

### సాయిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 24 (జనంసాక్షి):**

ముఖ్యమంత్రి సొంత గ్రామ మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డి బలవన్మరణానికి పాల్పడడం దురదృష్టకరమని మాజీ ఐపీఎస్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డి మృతదేహానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం




మృతుని కుటుంబసభ్యులను ఓదార్చారు. 6లో..



## జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన వీపనగండ్ల విద్యార్థులు

**వీపనగండ్ల, నవంబర్ 24 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా కేంద్రంలో 2023- 24 ఇన్స్పైర్, 2024- 25 విద్యా సంవత్సరంలో భాగంగా ఏడు సబ్ థీమ్స్‌లో ఒకటైన ట్రాన్స్ పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ సైన్స్ ఎగ్జిబిషన్ విభాగంలో వీపనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.గౌతమ్ చక్రి, పి.చరణ్ విద్యార్థులు పుల్లింగ్ ది ఐరన్ నెయిల్స్ డివైస్ అంశంలో రెండవ స్థానం సాధించి రాష్ట్రస్థాయిలో నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యారు. ఉపాధ్యాయులు శ్రీనివాసులు, జి మహేష్ మార్గదర్శకత్వంలో సైన్స్ ఎగ్జిబిషన్ విభాగంలో ప్రతిభ చూపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ప్రణాళిక బోర్డు చైర్మన్ జి చిన్నారెడ్డి ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, సిఆర్‌పి వెంకటేష్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి

**ఉర్కొండ నవంబర్ 24 (జనం సాక్షి)**

ఉర్కొండ మండలం జకినాలపల్లి గ్రామం అమ్మ పల్లి తండ కి చెందిన సభవత్ నిరంజన్ నాయక్ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం 5,000 మాజీ ఉప్ప సర్పంచ్,కృష్ణా రెడ్డి 2000, దేశీయ నాయక్ 1000 మొత్తం 8000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శీను నాయక్, మేఘావత్ దేవిలాల్, సోమ్లు, భాస్కర్, శ్రీను, హరి కిషన్, రమేష్ ,సోమ్లా తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### బోనస్ 500 తో వరి పంట పండించిన రైతులలో ఆనంద ఉత్సహాలు

### కృష్ణ మండల యూత్ అధ్యక్షులు పల్లె సురేష్

**కృష్ణ, నవంబర్ 24 (జనం సాక్షి)**



తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు చేసి, ధాన్యం సేకరించిన వారంలోపే రైతులు ఖాతాలలో 500 రూపాయలు బోనస్ నగదు విడుదల చేసి రైతుల జీవితాలను వెలుగులు నింపినందుకు, ముఖ్యమంత్రి పని తీరు బేష్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కృష్ణ మండల్ కాంగ్రెస్ పార్టీ తరఫున, మండల యూత్ అధ్యక్షులు కున్సీ పల్లే సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్షాల బోనస్ ఇవ్వడం లేదని రైతులను రెచ్చగొట్టే ప్రభుత్వంపై ఆరోపణాలు చేసిన వారి నోరు మూపించారు. ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి సన్నాళ్లకు 500 బోనస్ వేశారు, వేసినందుకు ముఖ్యమంత్రికి, మంత్రికి ఎమ్మెల్యేకి, కృష్ణ మండలం కాంగ్రెస్ పార్టీ తరఫున, కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఖిల్లాలో ఘనంగా విశ్వ హిందూ అధ్వర్యంలో బాల బాలికల సంస్కార సమ్మేళనం

**ఖిల్లా ఘనపురం నవంబర్ 24 (జనం సాక్షి)**

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక శాంతినికేతన్ (శిశుమందిర్) పాఠశాల ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బాల సంస్కార సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ,స్థానికంగా బాల సంస్కరణ పేరుతో గ్రామంలో 5 కేంద్రాలలో బాల బాలికలను బాల సంస్కార సమ్మేళన కార్యక్రమమలు నిర్వహిస్తూ బాల బాలికలకు నీతి, హిందూ ధర్మం పట్ల అవగాహన కల్పిస్తూన్నారు. అందులో భాగంగా ఆదివారం బాల బాలికల సంస్కరణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మేరేటి ప్రభాకర్ రెడ్డి ఎ,ఎస్పి రిటైర్డ్, పల్లటి నాగయ్య, రాచాల జనార్ధన్ హాజరైయ్యారు. అనంతరం అతిధులు మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని కాపాడడానికి వారానికి ఒక్కరోజు ఆదివారం సాయంకాలం పూట ఒక గంట సమయం చిన్నపిల్లల్లో దేశభక్తి



గురించి, మన ధర్మం గురించి సనాతన ధర్మం గురించి, నీతి కథలు దేశభక్తి గీతాలు నేర్పడం వంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో చెయ్యాలని సూచించారు. తదుపరి, 5 కేంద్రాల బాలబాలికలను వారు నేర్చుకున్న విషయాలను పల్లాటి నాగయ్య అడిగి తెలుసుకున్నారు, అనంతరం బజార్ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీగా తిరగడం జరిగింది. అనంతరం పిల్లలందరికీ పుస్తకాలు పెన్నులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన స్థానిక వ్యాపారస్థులు ఎస్ఎల్ మురళీకృష్ణ, ఆగారం ప్రకాష్, పోయికాడి చెన్నయ్యలను విశ్వ హిందూ పరిషత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు గాండ్ల రాములు, వనపర్తి జిల్లా సేవ సభ్యులు బెస్త శీను, మాజీ ఎంపిపి శేషచార్యులు, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు బెస్త ఆంజనేయులు, కొండ రెడ్డి , గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరమణ, ఎస్ఎల్, మురళి, ఆగారం ప్రకాష్, బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు శివశంకర్, గంజాయి రమేష్ ,విక్రమ్ బిజెపి మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, గోపి, గాండ్ల నారాయణ బెస్త భాస్కర్, శతాయు, దీర్ఘాయువు, బెస్త గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించాలన్న..దాన్ని తిరగరాయాలన్న కాంగ్రెస్‌తోనే సాధ్యం

### కృష్ణ మండల యూత్ అధ్యక్షులు పల్లె సురేష్

**కృష్ణ, నవంబర్ 24 (జనం సాక్షి)**

కేరళలో వయనాడు పార్లమెంటు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించడం పట్ల కృష్ణ మండలం కాంగ్రెస్ పార్టీ తరఫున, మండల యూత్ అధ్యక్షులు కున్సీ పల్లె సురేష్ హర్షం వ్యక్తం చేశారు. మొదటిసారి ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల, ఎంత విధేయత చూపించరన్నారు. మరోమారు నిరూపితం అయిందని ఆశ భాగం వ్యక్తం చేశారు. పార్లమెంటు ఉప ఎన్నికల్లో బిజెపి నాయబ్దంగా గెలవలేదని ఆరోపించారు. దీనికి నిదర్శనమే ఎంతో విద్యావంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండడంతో తెలుస్తుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు గాంధీ కుటుంబంతోని సాధ్యమని కేరళ ప్రజలు విశ్వాసం చేస్తున్నారని తెలిపారు. వయనాడు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన అగ్రనేత ప్రియాంక గాంధీ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవం రాబోతుందని. ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించింది. జార?ండ్లో రాష్ట్రంలో రెండోసారి ఇండియా కూటమి అధికారంలోకి రావడం హర్షనీయమని పేర్కొన్నారు. అక్కడ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి ఇండియా కూటమిని గెలిపించారని తెలిపారు.ఇండియా కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైన ప్రజలు నమ్మి ఓట్లు వేశారని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ వల్లే జార?ండ్లో ఇండియా కూటమి సాధించిందని పేర్కొన్నారు.

# విజయోత్సవాలపై కళాయాత్ర బృందం పర్యటన

**మల్దకల్ నవంబర్ 24(జనంసాక్షి)**

తెలంగాణ ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు పథకాలు అమలుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజయోత్సవాల గురించి ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ అరిఫ్ యుద్దీన్ సారథ్యంలో మల్దకల్ తహసీల్దార్ జుబేర్ మోహిన్ ఉద్దీన్ అధ్యర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా సాంస్కృతిక సారధి అధ్యక్షులు రాహుల్ కళ బృందంచే ఆదివారం మల్దకల్ మండలం మద్దెలబండ తాండ, ఎల్కూర్ గ్రామాలలో



పర్యటించారు. తెలంగాణ ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన ఆరు గ్యారంటీ పథకాలు గురించి ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు 19 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నది. ప్రభుత్వం అమలు చేసిన ఆరుగ్యారెంటీలలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, 50000 ఉద్యోగాలు, రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్దకల్ ఎమ్మార్వై మధిలేటి, ఏఆర్ఐ నాగిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీను, పరుశరామ్, కళాకారులు భూపతి నాయుడు, కేశవులు, రమాదేవి, రాహుల్, హజ్రత్, భూపతి, కృష్ణ, స్వామి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల నిర్వహణ సమావేశం

**వనపర్తి టౌన్ నవంబర్ 24 (జనంసాక్షి)**

వనపర్తి ఆర్ఎల్డి, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి మొదటి సన్నాహక సమావేశము హైదరాబాద్ హస్తినాపురం ఎస్ఆర్ గ్రాండ్ హోటల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వపు అధ్యాపకులు బిఎల్ఎన్ మూర్తి, లతోపాటు పూర్వ విద్యార్థుల మొదటి బ్యాచ్‌కు చెందిన గులాం హుస్సేన్‌తో పాటు వి లక్ష్మీనారాయణ, గాంధీ నారాయణ, యుగంధర్ రెడ్డి, జి శ్రీనివాసులు,నరసింహారెడ్డి, ఆర్ సి ఎం రాజు,బి. శ్రీనివాసులు, మల్యాల బాలస్వామి, రమాకాంత్,అరుణ్ కుమార్,విట్టా సూర్య చంద్రారెడ్డి, కే శ్రీనివాసరెడ్డి, డి కిరణ్ కుమార్, ప్రసాద్, సత్తార్,కోటీశ్వర్ రెడ్డి, ప్రభాకర్ యాదవ్‌తో పాటు పలువురు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహణ గురించి చర్చించారు. ఇందుకుగాను



సావనీర్ కమిటీ,కల్చరల్ కమిటీ, అకామిడేషన్ కమిటీ, ఆహ్వాన కమిటీల గురించి చర్చించి కమిటీలను ఏర్పాటు చేశారు కొందరితో కమిటీలను ఏర్పాటు చేశారు. ఆయా కమిటీలలో అవసరమైన మిగతా సభ్యులను చేర్చుకునేందుకు ఆయా కమిటీలకు కన్వీనర్లకు అవకాశం కల్పించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. వనపర్తి లో తదుపరి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు

**మాగనూరు నవంబర్ 24 (జనంసాక్షి)**

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ నవంబర్ 26 నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు బైక్ ర్యాలీ సభలను జయప్రదం చేయాలని కోరుతూ మాగనూరు మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు కూలీలను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి రైతులకు కనీసం మద్దతు ధరల చట్టం చేయాలని ,కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని



ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పెంచి రోజు కూలి ఆరు వందలు ఇవ్వాలన్నారు. రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ రక్షణ రైల్వే ఆరోగ్యం విద్య విద్యుత్తును ప్రైవేటీకరించవద్దు గృహాలకు ఉచిత విద్యుత్తు 300యూనిట్ల వరకు ఇవ్వాలి ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, భూ సేకరణ చట్టం 2013ను అమలు చేయాలని, కోరుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న మహా ఉద్యమంలో రైతులు కూలీలు కార్మికులు బాగ స్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా,కార్మిక,రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగు నిరసన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి డివైఎఫ్ఐ నాయకులు బాలు సిఐటియు నాయకులు బ్యాగరి నరసింహ భాస్కర్ రాఘవేంద్ర బ్యాగరి మహేష్ బ్యాగరి మధు హనుమంతు సగరం శంకర్ సాకేత్ వాకిటి శ్రీకాంత్ వాకిటి రవి తదితరులు పాల్గొన్నారు.

# కనివిని ఎరగని చారిత్రాత్మక విజయాన్ని అందించిన మహా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు



## కృష్ణ బిజెపి నాయకులు

**కృష్ణ, నవంబర్ 24 (జనం సాక్షి)**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కూటమి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కృష్ణ మండల్ బిజెపి నాయకులు.. అనంతరం మాట్లాడుతూ మహారాష్ట్రలో తెలుగు ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో బిజెపి ఎక్కువ సీట్లు గెలిపించుకుందని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న మంత్రులు, మహారాష్ట్రకు వెళ్లి ప్రచారం చేసిన అక్కడి వెళ్లి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తిరిగి ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఓడిపోయిందని అన్నారు. తెలుగు ప్రజలు కాంగ్రెస్ చెప్పిన హామీలు ఎవ్వరూ కాంగ్రెస్ పార్టీని నమ్మలేదని తెలిపారు. తెలంగాణలో ఎన్నికలు మేనిఫెస్టోలో చిన్న ఆమీలను అమలు చేయకుండా మహారాష్ట్రలో ప్రచారం చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీని మహారాష్ట్ర తెలుగు ఓటర్లు నమ్మలేదని, కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పి, బిజెపి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ కూటమి తప్పుడు ప్రచారాలు కులమత, రాజకీయాలను, మహారాష్ట్ర ప్రజలు తిప్పి కొట్టారని ఈ ఫలితాలు కాంగ్రెస్ కూటంకి చెంపపెట్టు లాంటిదన్నారు . ముఖ్యంగా మరాఠ ప్రజలు కులగలను , వ్యతిరేకించారని ప్రధాని మోడీ ఇచ్చిన 'ఏక్ హై తో సెఫ్ హై' నినాదాన్ని విజయంతో చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని అని అన్నారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో మాత్రమే కాంగ్రెస్ రాజ్యమేలుతుందని అన్నారు. ఆరు గ్యారెంటీ, ఉచిత ఆమిలతో దీవాళ తీస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం గ్రాఫ్ పెరిగింది అని ప్రజలంతా మోడీ ప్రభుత్వం పై విశ్వాసం నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కృష్ణ మండల బిజెపి నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు కె సోమశేఖర్ గౌడ, డిమాండ్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి ప్రజాదరణ రోజు, రోజుకి పెరుగుతుందని రానున్న రోజుల్లో బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో రావడం అధికారంలోకి రావడం ఖాయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, కృష్ణ మండల బిజెపి అధ్యక్షుడు జి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నరసప్ప, కార్యదర్శి ముడుమాల్ రాఘవేంద్ర పాల్గొన్నారు.



# బూత్ కమిటీ సభ్యులు అంకిత భావంతో పని చేయాలి

## బిజేపి పార్టీ మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్

**ఖిల్లా ఘనపురం నవంబర్ 24 (జనం సాక్షి)**

ఘనపురం మండల పరిధిలోని అప్పరెడ్డి పల్లె గ్రామంలో ఆదివారం బిజేపి మండల కార్యదర్శి కేశన్న అధ్యక్షతన జరిగిన భూత్ కమిటీ సమావేశంలో మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్ పాల్గొని 17, 18వ భూత్ కమిటీ అధ్యక్షులు విష్ణు, చిన్నయ్య, సభ్యులను ఎకగ్రివంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం బుచ్చిబాబు గౌడ్ మాట్లాడుతూ ప్రతి బూత్ కమిటీ సభ్యులు అంకిత భావంతో పని చెయ్యాలని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బరిలో మన బిజేపి నుండి ఎవ్వరు ఉన్న అభ్యర్థులకు అన్ని విధాలా సహాయ సహకారులు అందించాలని కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలకు వివరించాలని దేశంలో జరుగుతున్న రాజకీయ పరిమానాలపై కార్యకర్తలకు అవగాహన కల్పిస్తూ ఉండాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కేశన్నా, మండల మహిళమోర్చ అధ్యక్షులు ఈదమ్మ, శక్తి కేంద్రం ఇంచర్జ్ ఎన్నికల అధికారి విక్రమ్ రెడ్డి, మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, మండల ఉపాధ్యక్షులు కె. వెంకటేష్, మండల యువమోర్చ అధ్యక్షులు గోపి, ముదిరాజ్ మండల ఒబిసి మోర్చా అధ్యక్షులు సి. రాంచందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో నవంబర్ 24( జనంసాక్షి)**

రేవల్లి మండలం కొంకలపల్లి గ్రామానికి చెందిన శేషయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. కుటుంబం ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉందని తమకు మెరుగైన వైద్య చికిత్స చేయించుకునేందుకు తమకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వపరమైన 2 లక్షల 50 వేల రూపాయల విలువగల ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసిని ఆదివారం తిరుమల హిల్స్ లోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి, నాయకులు సత్య శీలా రెడ్డి, కోటిరెడ్డి సురేష్ గౌడ్, సురేందర్ సాగర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందించాలి

## మ్యాకల్ భీమా బిఆర్ఎస్ యువ నాయకుడు

**కృష్ణ, నవంబర్ 24 (జనం సాక్షి)**



ప్రభుత్వం పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన బియ్యాన్ని అందించాలనీ ,కృష్ణా మండల కున్సి గ్రామ బిఆర్ఎస్ యువ నాయకుడు మ్యాకల్ భీమ్ ఆరోపించారు. మొన్న మాగనూర్ ప్రభుత్వం పాఠశాలలో 100 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అవ్వడం చాలా బాధాకరం అన్నారు. అలాంటి సంఘటనలు మళ్ళీ పునరుత్తం కాకూడదు అంటే ప్రభుత్వం నాణ్యతమైన బియ్యం, పప్పు, గుడ్లు అందించాలని, ఆయన కోరారు.

# లక్ష విలువగల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే

**ఖిల్లా ఘణపురం నవంబర్ 24 (జనం సాక్షి)**



ఖిల్లా ఘనపురం మండల కేంద్రానికి చెందిన ఆంజనేయులు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స చేయించుకునేందుకు తీవ్ర ఇబ్బందిగా ఉందని స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి ద్వారా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన శాసన సభ్యులు లక్ష విలువగల ఎల్ఓసిని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసిని వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, ఆగారం ప్రకాష్, మహమ్మద్ ముజాహిద్, మహమ్మద్ గౌస్, మండల యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**వనపర్తి టౌన్ నవంబర్ 24( జనంసాక్షి)**



గోపాల్పేట మండలం కేంద్రంలోని కళ్యాణ మండపంలో నిర్వహించిన పొల్కెపహాడ్ గ్రామానికి చెందిన శ్యామసుందర్ కూతురు వివాహానికి ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులతో కుటుంబ సభ్యులతో పాటు ఆయన ఫోటోలు దిగుతూ కాసేపు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కళ్లెదుట రోడ్డు ప్రమాదం చెలించి పోయిన ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో నవంబర్ 24 (జనంసాక్షి)

తన కళ్లెదుట జరిగిన రోడ్డు ప్రమాదానికి చెలించి పోయిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. వాహన శ్రేణిని పక్కకు నిలిపి బాధితుడిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.కర్నూలు జిల్లా పర్ల గ్రామానికి చెందిన సుంకన్న కొత్తకోటలో ఉంటూ రగులు వ్యాపారం చేస్తున్నాడు. ఆదివారం వ్యాపార నిమిత్తం గోపాల్పేట మండలానికి వెళ్లి వస్తున్న క్రమంలో అదుపుతప్పి కింద పడడంతో తన కుడికాలుకు తీవ్ర గాయమైంది.రక్తస్రావం లో ఉన్న పెద్దాయనను చూసి చెల్లించి పోయిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా ఆస్పత్రికి సమాచారం అందించి మెరుగైన చికిత్స అందించాలని,సూచించారు.ప్రమాదాన్ని చూసి చెలించి పోయిన ఎమ్మెల్యే దాతృత్వం పట్ల చూపరులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## అప్పల ప్రసాద్‌ను కలసిన బిజేపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు శివ శంకర్

**ఖిల్లా ఘనపురం నవంబర్ 24 (జనం సాక్షి)**

ఖిల్లా ఘనపురం భాగ్యనగరంలో ఆదివారం శిల్ప రామంలో హిందూ ధర్మ కర్త అప్పాలా ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలసి హిందూ సనాతన ధర్మం పట్ల విషయాలపై చేర్చుకోవడం జరిగిందని ఎన్నో విషయాలు ఆయన నుండి తీసుసుకున్ననని భారత దేశ చరిత్ర పట్ల ఎంతో అవగాహన ఉన్న అప్పాల ప్రసాద్ ని కలుసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాని శివ శంకర్ అన్నారు,



## ధర్మ సమాజ్ పార్టీ కల్వకుర్తి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వట్టేపు శ్రీశైలం

**కల్వకుర్తి నవంబర్ 24(జనం సాక్షి)**

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు కల్వకుర్తి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. వట్టెపు శ్రీశైలం కల్వకుర్తి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కరాటే రాజును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సాయి మహరాజ్, ఉపాధ్యక్షుడు కొప్పు సురేష్ మహారాజ్, మరియు కల్వకుర్తి మండల నాయకులు కొప్పు కృష్ణ తేజ శివాజీ మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు

### అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు

**నిజాంపేట్ నవంబర్ 24(జనం సాక్షి)**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలంలోని బల్కం చెల్కం తాండ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ విశ్వ పాలిని జ్వాలాముఖి శ్రీ సేవాలాల్ మహారాజ్ మహా మందిరంలో 12వ వార్షికోత్సవము సందర్భంగా ఆలయంలో మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చన, పార్వతీ పరమేశ్వరులకు కళ్యాణ మహోత్సవం, అమ్మవారికి బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మండలి మూడ్ లలితా కిషన్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీపోత్సవం కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలకు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు గ్రామాల భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

# పాత్ ఫైండర్ జిల్లా స్థాయి పోటీ పరీక్ష బ్రోచర్ ఆవిష్కరణ

**కొండపాక, నవంబర్, 24(జనంసాక్షి):**

లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ నిర్వహిస్తున్న పాత్ ఫైండర్ పోటీ పరీక్ష బ్రోచర్‌ను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. లీడ్ లైఫ్ హ్యాపీ లీ సంస్థ వ్యవస్థాపకులు కోణం శ్రీకాంత్, శిరీష జిల్లా స్థాయిలో ఉన్న అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నటువంటి 6, 7, 8వ తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రంలోని వివిధ అంశాలలో వారి ఆలోచన విధానం పెంపొందించాలని ఉద్దేశంతో దీనిని నిర్వహించబోతున్నమన్నారు. మొదటి విడతగా డిసెంబర్ 28న పాఠశాల స్థాయిలో పరీక్ష జరగబోతుందన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ విద్యార్థులందరికీ ఫిబ్రవరి 8వ తారీకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీ పరీక్షలో ప్రతి ఒక్క పాఠశాల విద్యార్థులు పాల్గొని అవగాహన పెంచుకోవాలిని తెలిపారు. ఇలాంటి పోటీ పరీక్షలో పాల్గొనడానికి ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఫిబ్రవరి 8న జరిగే చివరి పోటీ పరీక్షలో విజేతలుగా నిలిచేటువంటి విద్యార్థులకు 50 వేల రూపాయల విలువైన నగదు బహుమతులు, సర్టిఫికెట్స్, మెడల్స్ అందించబడును అన్నారు. విద్యార్థులందరికీ ఒక మంచి అవకాశం దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోటీ పరీక్ష కోసం లీడ్ లైఫ్ హ్యాపీలీ అనే ఆప్ ద్వారా ఆన్ లైన్లో పోటీ పరీక్ష అవగాహన, ఎలాంటి ప్రశ్నలు అడుగుతారు అనే అంశాలపై ఆప్ ద్వారా ఆన్ లైన్ తరగతులు నిర్వహించడం జరుగుతుం



దన్నారు. పోటీ పరీక్ష బ్రోచర్ జిల్లా విద్యాధికారి చేతుల మీద జరగడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ రామస్వామి, నిర్వాహకులు కోణం శ్రీకాంత్, చంద్రం, బాలకృష్ణ, రమేష్, దేవేందర్‌లు పాల్గొన్నారు.

# ఈనెల 28 నుండి 30 వరకు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శన

### జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

**సిద్దిపేట టౌన్ నవంబర్ 24 (జనం సాక్షి)**

సిద్దిపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024- 25 మరియు ఇన్స్పైర్ అవార్డుల ప్రాజెక్టుల ప్రదర్శన కార్యక్రమాలను ఈనెల 28, 29 మరియు 30 తేదీలలో ఈ రెండు కార్యక్రమాలకు ప్రభుత్వ బాలికల ఉన్నపాఠశాల వేదిక కానుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇన్స్పైర్ అవార్డులకు గాను ఎంపికైన 188 మంది విద్యార్థులు వారు గత సంవత్సరం నామినేషన్ చేసుకున్న అంశాలలో ఎటువంటి



మార్పు లేకుండా తమ ప్రదర్శనలతో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు అలాగే జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిని కి ముందు ఈనెల 28న ఉదయం 9 గంటలకు ప్రదర్శన ప్రాంగానమైన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు హాజరై కేటాయించిన స్థలంలో ప్రదర్శనను అమర్చుకోవాలని సూచించారు. ఈ నెల 30న మధ్యాహ్నం రెండు గంటలకు ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో విజేతలకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయబడతాయని తెలిపారు. ఏమైనా విషయాలు తెలుసుకోవాలంటే జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ ను కలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కల్లెపల్లి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి విచ్చేసిన ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి

**శ్రీరంగాపూర్ నవంబర్ 24 (జనంసాక్షి)**

పెబ్బేరు మండల కేంద్రంలో జర్నలిస్టుల కాలనీలో శ్రీరంగాపూర్ మండలానికి చెందిన జర్నలిస్టు నీరుగంటి వెంకటేష్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమం కార్యక్రమంలో ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జిల్లెల్ల చిన్నారెడ్డి నూతన గృహాన్ని సందర్శించారు. నిర్మాణ ఖర్చు గురించి, నూతన టెక్నాలజీతో నిర్మిస్తున్న జిప్సం ప్లాస్టర్ పనితనం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నీరుగంటి వెంకటేష్ గౌడ్ శాలువతో చిన్నారెడ్డిని సన్మానించారు. అలాగే జిప్సంతో ప్లాస్టరింగ్ చేస్తున్న ఇంటిని సందర్శించి సిమెంటు ఇసుక వాటర్ అవసరం లేకుండా ఇంటిని నిర్మాణం చేస్తున్న, నిర్మాణ ఖర్చులో 35% తక్కువతో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవచ్చని తెలుపగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు అభినందించారు. అట్టి ఇంటిని పరిశీలించి నూతన పద్ధతుల ద్వారా ఇంటి నిర్మించుకోవడం లబ్ధిదారులకు మేలు కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్, రాములు యాదవ్,



కార్పకుల వెంకటరాములు, బుచ్చారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యమును కాపాడుకునేందుకు వేరే మిల్లుకు తరలింపు



### మమ్మల్ని ఎవరు మోసం చేయలేదు

**బిజినపల్లి నవంబర్ 24 (జనం సాక్షి)**

గత నాలుగు రోజుల క్రితం వరి ధాన్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టించారని రైతులను అధికార పార్టీ నాయకులు మోసం చేశారని బిజినపల్లి మండలం వట్టెంలో హల్చల్ అయింది విషయం తెలుసుకున్న వట్టెం రైతులు ఆదివారం విలేకరుల ముందర మమ్మల్ని ఎవరు మోసం చేయలేదంటూ వివరణ ఇచ్చారు. ఈనెల 18వ తేదీన వట్టెం గ్రామానికి చెందిన రాజ వర్ధన్ రెడ్డి 24 క్వింటాళ్ల 80 కిలోలు గోవర్ధన్ రెడ్డి 25 క్వింటాళ్ల 20 కిలోలు రామ్ రెడ్డి 150 క్వింటాళ్లు రాగి సర్వజనమ్మ 50 క్వింటాళ్లు అరుణమ్మ 70 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని ఐకెపి ద్వారా కొనుగోలు చేసి లారీలో లోడు నింపిన అనంతరం గుడిపల్లి రైస్ మిల్లుకు తరలించే క్రమంలో అధిక లోడు ఉండడంతో కూలిపోవడంతో రైతులు వరి ధాన్యాన్ని ట్రాక్టర్ సహాయంతో వట్టెం సమీపంలోని రైస్ మిల్‌కు తరలించామని స్వయంగా రైతులు విలేకరుల ముందు వివరణ ఇచ్చారు. వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకే వేరే మిల్లుకు తరలించామని ఇందులో ఏ రాజకీయ నాయకుల ప్రమేయం లేదని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.




## సదర్ సభాస్థలిని పరిశీలించిన అధికారులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

రాష్ట్ర ప్రభుత్వం,యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 25న జరిగే సదర్ వేడుకల ఏర్పాట్లను అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పరిశీలించారు. నారాయణపేట నడిబొడ్డున వీర సావర్కర్ చౌరస్తా దగ్గర నిర్వహించబోతున్న సందర్భంగా అన్నదాన వేదికను పార్కింగ్ సౌకర్యాలను సావర్కర్ చౌరస్తా కాలేజ్ గ్రౌండ్, సిటిజన్ క్లబ్ ఆవరణలో స్థానిక తహసిల్దారు, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వీఆర్వో రషీద్ ఖాన్ డివైస్ ఓ తదిత అధికారులతో కలిసి పరిశీలించారు. సదర్ నిర్వహణ కమిటీ అధ్యక్షులు గొల్ల బాలప్ప కన్వీనర్ రఘువీర్ యాదవ్ కోశాధికారి గోపాల్ యాదవ్, తిరుపతి యాదవ్, కృష్ణ యాదవ్ చేన్నయ్య యాదవ్, యాదవ మహాసభ నాయకులు పాల్గొన్నారు.

# బోనస్ ఇవ్వకముందే కాంగ్రెస్ నాయకుల సంబరాలు విడ్డూరం

## తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు అడ్ హాక్ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి



**మక్తల్ నవంబర్ 24 (జనంసాక్షి)**

ప్రభుత్వం రైతులు పండించిన సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వకముందే కాంగ్రెస్ నాయకుల సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు అడ్ హాక్ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం సన్న రకం పండిస్తే క్వింటాళ్లు కు గిట్టుబాటు ధర 2320 తో పాటు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది. కానీ రైతులు ఆరు కాలం ఎండనక వాననక ఎంతో కష్టపడి పండించిన సన్న రకాలకు బోనస్ ఇస్తామని చెప్పి ఇంతవరకు అతిగతి లేదు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్మి 15 రోజులు అయిన 500 బోనస్ ఇంతవరకు రైతుల ఖాతాలో పడలేదు. పేరుకు మాత్రం కాగితాలపై లెక్కలు చూపి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నమ్మి రైతులు సన్న రకాలు పండించి ఎంతో నష్టాల్లో ఉన్నారు. తూకాలు రాక ఎంతో నష్టపోతున్నారు. దొడ్డ రకమైన పండించిన తూకాలైన వచ్చేవని రైతులు వాపోతున్నారు. అదేవిధంగా రైతులకు రైతుబంధు రాక మరియు రుణమాఫీ కాక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. యాసంగి నార్లు ప్రారంభ దశలో ఉన్న సందర్భముగా సన్నాలు పోయాలా లేక దొడ్డు రకాల నారు పోయాలా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు రైతుల దగ్గర ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా 100 రూపాయలు ఎక్కువ చెల్లించి రైతులను మోసం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ%శీ% హామీ ఇచ్చిన ప్రకారం 500 బోనస్ చెల్లించి వారికి నమ్మకం కలిగించాలి. లేనియెడల ఈనెల 30వ తేదీ రోజు పాలమూరులో జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభను రైతుల ఆధ్వర్యంలో రైతు పక్షపాతిగా అడ్డుకుంటామని హెచ్చరించారు.



# కరాటే మాస్టర్ విజయ్‌కి ఘన సన్మానం

**పెబ్బేరు నవంబర్ 25 (జనం సాక్షి)**

ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు , కుంగ్ ఫూ కరాటే మాస్టర్ నలవాల విజయుడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కేశఫోగు జాన్, స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, కుంగ్ ఫూ కరాటే మాస్టారు సాయిరాం లు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆత్మ రక్షణకు ఆరోగ్యానికి కుంగ్ ఫూ కరాటే ఎంతో అవసరం అని అన్నారు. అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులకు కుంగ్ ఫూ కరాటే యుద్ధ విద్యలు నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు పునాది వేస్తున్నారని కొనియాడారు. పెబ్బేరు పట్టణానికి చెందిన మాస్టర్ విజయ్ ని పలువురు అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులకు యుద్ధ విద్యలు నేర్పిస్తూ రాష్ట్ర జాతీయస్థాయిలో మంచి పేరు కీర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షులు గాడిమూడి మన్యం, రాష్ట్ర నాయకులు స్వామి పాత్రికేయులు కుమార్, మధుసుధన్ గౌడ్ కె యం భాష, రంజిత్ ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సల్కార్పేట్ జెడ్పిహెచ్ఎస్ 2003-04 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గండీడ్ నవంబర్ 24 (జనం సాక్షి)**

గండీడ్ మండలంలోని సల్కార్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు వాళ్ళ చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థిని, విద్యార్థుల ఎదుగుదలను చూసి ఉపాధ్యాయులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్ర, వేణుగోపాల్, జనార్ధన్, వెంకటయ్య, మొగులయ్య, జాఫర్ లను విద్యార్థులు శాలువలు, పూలమాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులైన మురళీధర్ రెడ్డి, కిషోర్, రాఘవేందర్ రెడ్డిలను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

# బిజెపి సభ్యత్వం నమోదు పూర్తి చేయాలి

## కృష్ణ మండల అధ్యక్షుడు జి శ్రీనివాసులు



**కృష్ణ నవంబర్ 24 (జనం సాక్షి)**

మండల బిజెపి సభ్యత్వం నమోదు ఇంచార్జ్ ఆర్ విద్యాసాగర్, ఆదేశాలు మేరకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు నేడు చివరి రోజు, కావడంతో సభ్యత్వం నమోదు పూర్తి చేయాలని కృష్ణ మండలం బిజెపి అధ్యక్షులు జి శ్రీనివాసులు తెలిపారు. సభ్యత్వ టార్గెట్‌ను పూర్తి చేసి బూత్ కమిటీని వేయాలని ప్రతి బూత్ కు 100 సభ్యత్వాలు కచ్చితంగా చేయాలని సూచించారు. క్రియాశీల సభ్యత్వం నేడు పూర్తి చేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం పనిచేసే విధానాన్ని చూసి దేశంలోని యువత అత్యధికంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వం చేసుకోవాలని తెలిపారు. తెలంగాణలో పల్లె, పల్లెల్లో సభ్యత్వ నమోదు ఆశాజనకంగా ఉన్నదని సభ్యత్వ నమోదు చేసుకునేవారు 8800002024 నెంబర్ కి మిస్ కాల్ ఇచ్చి సభ్యత్వ నమోదు పొంది దేశ ధర్మం కోసం, పనిచేసే పార్టీకి మద్దతుగా యువకులు, మహిళలు,అందరూ, నిలవాలని ఆయన అన్నారు. క్రియశీల సభ్యత్వం చేసిన వారికి రాష్ట్ర జిల్లా మండల కమిటీలో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. బిజెపి సభ్యత్వం నమోదు చేసుకున్న వాళ్ళకి, చేసుకుంటున్న వాళ్ళందరికీ, ధన్యవాదాలు తెలిపారు.



# కార్తీక వనభోజనాలలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 24 (జనంసాక్షి)**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మంజీరా డ్యాం సమీపంలో సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో కార్తీక వనభోజనాలు నిర్వహించడం తెలంగాణలో ఆనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్, దినేష్ పాటిల్, శెట్టి శివకుమార్,శివ చరణ్, మధు, రాచప్ప, అనిల్ కుమార్ మరియు లత రాష్ట్ర జనరల్ సెక్రటరీ, అశ్విని జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్, మల్లికార్జున పాటిల్, ధనంజయ, ముఖ్య సలాదారులు శివకుమార్, అడ్వకేట్ సంగమేశ్వర, గోవు రాజు, శివకుమార్, రాజేశ్వర్ స్వామి పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీ అభయ ఆంజనేయస్వామి శ్రీ రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



**మల్లకల్ నవంబర్ 24 (జనంసాక్షి)**

మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 23 నుండి 25 వరకు ధ్వజ స్థంభం స్తంభం,విగ్రహ ప్రతిష్టలు కార్యక్రమాలు జరుగుతున్నాయని జరుగుతాయని గ్రామస్తు లు తెలిపారు. 24న ఆదివారం గణపతి పవమాన, రుద్ర స్వాహాకార, దుర్గ, వాస్తు నవగ్రహ,దేవత హెూమాలు, ధ్యానదివాసం, మహా మంగళహారతి, స్వస్తివాచనం, తీర్థ ప్రసాద వితరణ, 25న యంత్ర ప్రతిష్ఠ, మూర్తి ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, కళ ఆవాహనానం, జ్వాలాదర్శనం, బలిహరణం, గోదర్శనం, ఉదయం 8-45 నిమిషాలకు ధ్వజస్తంభ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, ఆశీర్వచనం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అదేవిధంగా గణపతి, వేణుగోపాలస్వామి, ఆంజనేయ, శివపార్వతులు పున ప్రతిష్టలు, కుమారస్వామి, నందీశ్వర, నాగ, నాగలక్ష్మి, బొడ్రాయి, నవగ్రహాలు, లింగమయ్య, సుంకులమ్మ, శిఖర కలశ, గరుడ స్థంభం ప్రతిష్టలు జరుగుతాయి. ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని గ్రామ ప్రజలు, పెద్దలు తెలిపారు.

# నేడు చారకొండ మండలంలో ఎమ్మెల్యే పర్యటన

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాం గౌడ్



**చారకొండ , నవంబర్ 24(జనంసాక్షి)**

మండలంలో సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాం గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండల కేంద్రంలో కేజీబీవీ విద్యాలయానికి కళాశాల భవనానికి శంకుస్థాపన కార్యక్రమానికి, మండలంలోని తుర్కపల్లిలో అంగన్వాడి కేంద్రానికి శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని కోరారు.



# బీబీ పాటిల్ భాజపా శ్రేణుల స్వాగతం..!

**న్యాల్ కల్, నవంబర్ 24, (జనం సాక్షి) :**

జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బీబీ పాటిల్‌కు మండల భాజపా పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. మహారాష్ట్రలో భాజపా ఘన విజయం సాధించిన వేడుకలో భాగంగా తిరిగి ఆదివారం బీదర్ నుండి జహీరాబాద్ మీదుగా హైదరాబాద్ వెళుతున్న క్రమంలో మండలం లోని గంగువార్ కూడలి వద్ద స్వాగతం పలికి సన్మానించారు. మిఠాయిలు పంచి, సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో మండలంలోని వడ్డీ, గంగువార్, గణేష్ ఉన్నారు.

# మక్తల్ యంబి పొల సమాజము నూతన కార్యవర్గం ఎన్నిక



**నర్వ (జనం సాక్షి):**

నర్వ మండల కేద్రంలో యంబి హెర్మోన్ చర్చ్ నందు మక్తల్ నియోజకవర్గంలో ఉన్న అన్ని క్రిస్టియన్ సంఘాల పెద్దల సమక్షంలో నిన్న నూతన కార్యవర్గన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన చైర్మన్‌గా ప్రసాద్ క్యల్వల్, వైస్ చైర్మన్ ఎస్ఎస్ రాజు, సెక్రటర్ యేసు కుమార్,పాల సమాజపు యూత్ కమిటీ చైర్మన్‌గా లిక్కి చంద్రశేఖర్ శ్రీపురం వైస్ చైర్మన్ యం రాజేష్ నర్వ,సెక్రటరీ గోపాల్ బేక్కర్ పల్లి ఎన్నుకోవడం జరిగింది.

# కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డి మరణం దురదృష్టకరం

ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక గ్రామ మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.సాయిరెడ్డి ఆత్మహత్య ముమ్మాటి సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం చేసిన హత్యగా భావించి పోలీసులు ఎఫ్ఐఆర్ కాపీలో వాళ్ల పేర్లు చేర్చి సమగ్ర విచారణ జరిపి ఆత్మహత్యకు ప్రేరేపించినటువంటి నాయకులను ఎంతటి వారినైనా వదిలి పెట్టొద్దని డిమాండ్ చేశారు. సీఎం సొంత గ్రామంలో ఈ విధంగా అరాచకం నడుస్తుంటే రాష్ట్రమంతట కాంగ్రెస్ పాలన ఏ విధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర డిజిపి తక్షణమే స్పందించి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి మండల అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్, సీనియర్ నాయకుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, కల్వకుర్తి మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు జంగయ్య,మృతుని చిన్న కుమారుడు పాముకుంట్ల మాధవరెడ్డి, కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

# చిగురుస్తూనే ఉంటా..!


**పెబ్బేరు నవంబర్ 24 (జనం సాక్షి)**

జీవితంలో సహనం పట్టుదల ఉన్నవారెవరూ లక్ష్యసాధనలో తమ ప్రయత్నాలను వదిలేసి అర్ధాంతరంగా వెళ్ళిపోరు.

**ఉదాహరణకు..**

కొన్ని రోజుల క్రితం పెబ్బేరు చౌరస్తాలో ప్రయాణికులకు నీడను ఇచ్చే చెట్టు కొమ్మలను కొన్ని కారణాల వల్ల కొట్టివేశారు. అయినా సరే తాన లక్ష్యం చిగురిస్తూనే ఉంది అపే ప్రయత్నం మాత్రం మానలే కొంతవరకు అయినా తమ ప్రయత్నంలో సఫల అయ్యాయి. కానీ అదే ప్రయత్నంలో మనిషి ఉంటే కుంగి కుసించుకుపోయి నశించడానికే ప్రయత్నం చేస్తాడు కానీ తన లక్ష్య సాధన మాత్రం చేయడు.

**చెట్టు తన బాధను ఇలా వివరిస్తూ..!!**



నువ్వు నన్ను నరికినా
నేను మళ్ళీ పుడుతూనే ఉంటా
నీకు నీడను ఇస్తూనే ఉంటా
నేను నీలా ద్వేషించే మనిషిని కాదు
మనుషుల్ని ప్రేమించే చెట్టును.!!

సేకరణ...
సామాజికవేత గోనెల బాలరాజు

# ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం

**మాగనూరు నవంబర్ 24:(జనం సాక్షి)**

కేరళ రాష్ట్రంలో వయనాడ్ పార్లమెంటు ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ సుమారు నాలుగు లక్షల పై మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల మా గనూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ ప్రియాంక గాంధీకి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన గాంధీ కుటుంబానికి వయనాడ్ ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. అలాగే జార?ండ్ రాష్ట్రంలో ఇండియా కూటమి విజయం సాధించిన పట్ల ఆ రాష్ట్ర ఇండియా కూటమి నేతలకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం చేసిన పలువురు నేతలకుతమ అమూల్యమైన ఓట్లు వేసి భారీతో మెజారిటీతో గెలిపించిన వారికి మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అభినందనలు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొండపాక,నవంబర్,24(జనం సాక్షి):**



మండలంలోని దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం దుద్దెడ వైష్ణవి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. 16 సంవత్సరాల తర్వాత తమ మిత్రులను కలుసుకోవడంతో మధుర స్నేహితులను మధుర స్మృతిలను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంతోషంగా గడిపారు. ఇక్కడే చదివిన విద్యార్థులు ఉన్నంత చదువులు అభ్యసించి అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారు,నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బాల ప్రసాద్, మహబూబ్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ..గత 16 సంవత్సరాల తర్వాత తమను పిలిచి నాటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడంలో చాలా సంతోషంగా ఉందన్నారు, పట్టుదలతో క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబోధన తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ వంతుగా గురువులను గౌరవిస్తూ శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీదు, కరుణాకర్, హరీష్, నర్సింలు, కరిష్మా, తార, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడదాం

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు**

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 24 (జనంసాక్షి):**

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడదామని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని అన్నారు. కార్మికులకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కోరారు. గ్రామీణ కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేసి రోజుకు కనీస వేతనం 600 ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు



కిషోర్,బాల్ రెడ్డి,ఆంజనేయులు,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పరశు రాములు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాల్య వివాహాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

**రేగోడ్ నవంబర్ 24 (జనంసాక్షి)**

విద్యార్థులు బాల్యవివాహాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని రేగోడు ఎస్సై పోచయ్య, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో రేగోడ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు-



మూఢనమ్మకాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ పోచయ్య,ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని.దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హంస వేణి, శ్రీనివాస్, కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వయంప్రభ, స్వప్న,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పరిమళం.. పాండురంగడి ఆలయం

- 365సంవత్సరాల చరిత్ర గల ఆలయం
- భక్తులకు కోరినంత కాంగుబంగారం
- అంతారం జీవన్ ముక్త విఠలేశ్వరుడి ఆలయం
- నేటి నుంచి 5 రోజుల పాటు ఉత్సవాలు





**సంగారెడ్డి ప్రతినిధి,మునిపల్లి నవంబర్ 24 (జనం సాక్షి):**

ఆర్తితో, ఆవేదనతో పిలిస్తే పలికే ప్రత్యేక్ష దైవంగా భక్తుల మొర ఆలకించే కరుణామూర్తిగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్ గ్రామంలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ జీవన్ముక్త పాండురంగాడి ఆలయంలోని స్వామి భక్తుల మొర ఆలకించి మొక్కులు తీర్చు తున్నాడు. ప్రతి సంవత్సరం కార్తీక బహుళ దశమి నుంచి చతుర్దశి వరకు జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వ హిస్తారు. ఉత్సవాల కోసం ఆలయాన్ని సర్వంగా సుందరంగా విద్యుత్ దీపాలంకరణతో చూడ ముచ్చటగా అలంకరం చారు. రాజకీయంగా అందోల్ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేసే అన్ని రాజకీయ పార్టీలు తమ నామినేషన్లు వేసే ముందు అంతారంలోని జీవన్ ముక్త విఠ లేశ్వరునికి పూజలు నిర్వహించి అక్కడి పీఠాధిపతి జ్ఞానేశ్వర్ బాల్ రాజ్ మహారాజ్ ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీగా మారింది. మునిపల్లి మండలంలోని కంకోల్ గ్రామం నుంచి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న అంతారం గ్రామంలో వెలసిన శ్రీ జీవన్ముక్త విఠలేశ్వర పుణ్యక్షేత్రం నిత్యం దూప, దీప, నైవేద్యాలతో నిత్య కళ్యాణం పచ్చతోరణంలా విరాజిల్లుతు ంది... దేవాలయానికి వచ్చే భక్తుల పాలిట కొంగుబంగార మైన నీరాజ నాలు అందుకు ంటున్న పుణ్యక్షేత్రమిది. గత 365 సంవ త్సరాల క్రితం నిర్మించినట్లు చరిత్ర చెప్తుంది. ప్రతియేటా ఉత్సవాలకు తెలంగాణ ప్రాంతంలోని వారే కాకుండా పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రు లవుతుంటారు. ఇక్కడి దేవాలయం గురించి ప్రజలు ఎన్నో కథలు చెప్తుంటారు. పండలాపూర్ సమీపంలో కరకాంబ అనే గ్రామంలో విఠల్ పంత్ పాండే లక్ష్మీబాయి పుణ్య దంపతులు ఉండే వారు. పండలాపూర్కు వెళ్లి రుక్మిణీ పాండురంగ స్వామిని 5 సంవత్సరాలు కొలువుగా భగవంతులు ప్రత్యేకమై మాకొక దివ్యబాలుడిని ప్రసాదించాలని కోరగా భగవంతుడి కృపతో జన్మించిన బాలుడికి జీవన్ అనే పేరు పెట్టారు. భగవంతుడి కృపతో జన్మించిన బాలుడు అందరి పట్ల గౌరవం ప్రద ర్శించే వాడు. యవ్వన దశలో జీవన్ కు సక్కు బాయి కన్యరత్నంతో వివాహం చేశారు. అంతలోనే మాతపితలు స్వర్గస్తులయ్యారు. కొన్నేళ్లు సుఖ సంతోషాలను అనుభవించిన సంతానం కలుగలేదు. దీంతో ఉన్న ఆస్తిపాస్తులు దానం చేసి పాండురంగడి సేవకు వెళ్లారు. వీరి వ్రతానికి మెచ్చి న భగవంతుడు, జ్ఞానేశ్వరుడి తపస్సు చేయగా మహారాజ్ ప్రత్యక్షమై మీ కడుపున జన్మిస్తానని తీర్థయాత్ర వెళ్లమని ఆజ్ఞాపించాడు. తిరుమలకు చేరుకొని బాలాజీని దర్శించుకోగా ఒక బాలుడు జన్మించగా వెంకోబా అని నామకరణం చేశారు. తిరిగి పండలపురం వెళ్లగా అక్కడ మరో శిశువు జన్మించాడు. అతడికి విఠల్ అని నామకరణం చేశారు. కాశీలో పూజలు ఆచరిస్తుండగా కొందరు దుండగులు పూజా సామాగ్రిలో సారా, మాంసం ముక్కలు వేస్తారు. కాశీపతిని ఆచరించి వాటిపై నీళ్ల చల్లగా పూలు, పండ్లుగా మారిపోయాయి. దీనిని గమనించిన దుష్టులు క్షమించామని వేడు కుంటారు. కాశీవిశ్వేశ్వరుడి కడుపునా పుట్టి ఎళ్ల వేళాల దర్శన మిస్తానని వరమిచ్చాడు. అనుగ్ర హంతో పుట్టి న బాలుడికి కాశీనాథుడిగా నామకరణం చేశారు. వారు దక్షిణ కాశీగా పేరొందిన ఝరా సంఘం చేరుకొని సంగమేశ్వరుడికి మొగలి పూలతో పూజలు చేశారు. తిరిగి మునిమాణిక్యం చేరుకొని ప్రజలకు ఉపదేశం ఇవ్వాసాగారు. అక్కడి నుంచి జీవన్ ముక్త వారి దైవ సంకల్పంతో మునిపల్లి మండలంలోని అంతారం గ్రామానికి చేరుకొని అక్కడే ఉండాలన్న గ్రామస్తుల కోరిక మేరకు కార్తీక బహుళ దశమి నాడు పాండురంగడు, రుక్మిణీ మూర్తులను ప్రతిష్టించి స్థిరంగా ఉండిపోయారు.

**నెరవేర్చుతాడని భక్తుల ప్రగాఢ నమ్మకం**

**భక్తులకు వసతులు ఏర్పాట్లు**

ఎద్దు శంకర్ తాజా మాజీ సర్పంచ్ అంతారం ఈనెల 25 నుండి అంతారం జీవన్ముక్త పాండురంగడి ఆలయంలో జీవన్ముక్త మహారాజ్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించ దానికి ఏర్పాట్లు పూర్తి చేసాము. ఉత్సవాలకు సంగారెడ్డి జిల్లా భక్తులే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లా, కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్లో నుండి భక్తులు జీవన్ముక్త పాండుర ంగడిని దర్శించుకోవడానికి ప్రతి సంవత్సరం



వస్తారు. భక్తులకు వసతులతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. సంస్థానం పీఠాధిపతి జ్ఞానేశ్వర్ (బాల్రాజు) మహారాజ్ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

# యాదవులు ఉన్నత స్థాయికి ఎదగాలి.. రాజకీయాల్లో రాణించాలి

## జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమార స్వామి





**హైదరాబాద్ (జనంసాక్షి) :** యాదవుల కార్తీక మాస వనభోజనంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమార స్వామి మాట్లాడుతూ శ్రీకృష్ణుని అంశతో జన్మించిన యాదవులు కులవృత్తిలో భాగంగా పాడి పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ఉన్నారని తెలిపారు. ఆదివారం రోజున అఖిల భారత యాదవ సంఘం కే పి హెచ్ బి కమిటీ సభ్యులు నాగరాజు యాదవ్ ,వెంకటేశ్వర్లు, వెంకటయ్య రమణయ్య శంకర్ రమణ యాదవ్ గిరి యాదవ్ ఆధ్వర్యంలో గోవర్ధనగిరి కృష్ణ దేవాలయం లో ఘనంగా కార్తీక మాస వన భోజన 18వ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ న్యాయమూర్తి రాజయ్య, జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి, బిజెపి నాయకుడు రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బేరి రామచంద్ర యాదవ్, ఏసీపి జానకిరామ్, ఓ శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర్లు,బాలకృష్ణ, జాతీయ బీసీ దళ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, కుల సంఘ నేతలు, న్యాయవాదులు, ప్రజా సంఘ నేతలు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు జీవితాంతం ప్రేమ స్నేహం, కర్తవ్యం, భక్తి ,ధర్మం సంబంధించిన పాఠాలను బోధించేవాడు వాటిని యాదవులు ప్రేరణగా



తీసుకోవాలని తెలిపారు. ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతిని అర్థం చేసుకోవడం, పశువుల పెంపకం వంటివి యాదవులతోనే సాధ్యమని అన్నారు. యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలి అని అన్నారు. భారతదేశంలోని మొత్తం జనాభాలో 20% యాదవులు ఉన్నారు. ఈ భూమిపై 3% జనాభా కలిగిన అనేక అనుబంధ కులాలు ఉన్న వర్గం యాదవులని గుర్తు పెట్టుకోవాలి. భారతదేశం, నేపాల్, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, రష్యా, మధ్యప్రాచ్యంలో కూడా ఈ కులం జాడలు ఉన్నాయి.

నేటి రాజకీయాల్లో సైతం యాదవులు ఎంతో గొప్పగా రాణిస్తున్నారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా కూడా యాదవులు పని చేశారు. అనేక రాజకీయ పార్టీల ద్వారా యాదవులు దేశంలో రాజకీయ ప్రభావాన్ని కలిగి ఉన్నారు. కార్తీక మాసంలో వనభోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందాన్ని ఓ మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా కార్తీక వనభోజనాలు జరుపుకోవాలి. మన సాంప్రదాయం సాంస్కృతిని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉంటుందని గుర్తు పెట్టుకోవాలి. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఐకమత్యంతో యాదవ కుల బంధువులు, యాదవ ప్రముఖులు, పెద్దలు,నాయకులు, మేధావులు, విద్యార్థులు, న్యాయవాదులు, అందరూ యాదవుల కార్తీక వన భోజనం కార్యక్రమంలో పాల్గొని యాదవుల ఐకమత్యాన్ని చాటాలి. ఎంతో కష్టపడి ఎదిగిన యాదవులు.. సమాజానికి మరింత తోడ్పాటును అందించి ఎంతో మంది పేదలను, అభాగ్యులను ఆదుకుంటారని ఆశిస్తూ ఉన్నానని అన్నారు.

# నిత్య ఆరాధనతో విరాజిల్లుతున్న కాశీ బుగ్గ ఆలయం

రాజేంద్రనగర్,నవంబర్24(జనం సాక్షి)

బహదూర్‌పుర నియోజకవర్గం కిషన్ బాగ్‌లోని ముచికుంద నదీ తీరాన వెలసిన కాశిబుగ్గ కాశీ విశ్వేశ్వర స్వామి భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచింది. ప్రతిరోజుతో పాటు శివరాత్రి పర్వదినం, కార్తీక మాసంలో స్వయంగా భక్తులు అభిషేకాలు, అర్చనలు చేయించుకునే అవకాశం ఇక్కడి భక్తుల సొంతం. ఆలయ ఈవో శ్రీనివాస్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. ఇక ఈ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం గురించి చర్చించే ముందు కిషన్ బాగ్‌లోని ప్రధాన ఆలయం మురళి మనోహర్ స్వామి ఉప ఆలయంగా కాశి బుగ్గ ఆలయంను పరిగణించారని ఈవో శ్రీనివాస్, ప్రధాన



అర్చకుడు కాశీ విశ్వేశ్వర శర్మ తెలిపారు.

సుమారు 250 సంవత్సరాల క్రితమే ఆలయ మరమ్మతులు చేయించారని, ఆలయం ఎప్పుడు ఏర్పడిందో ఇప్పటికీ తెలియదని తెలిపారు. ఇక ఈ ఆలయం విశిష్టనికొస్తే



పుణ్యక్షేత్రమైన కాశీలో ఉత్తర వాహినిగా గంగ ప్రవహించే విధంగా ఇక్కడ నిరంతర గంగా ప్రభావంతో కాశీ విశ్వేశ్వర స్వామి, కాశీ బుగ్గ ఆలయంగా విరాజిల్లుతుంది. భూగర్భంలో ఆలయం కొలువై ఉండటం విశేషం. కాశీ విశ్వేశ్వర స్వామి దర్శనం అనంతరం ఉపరితలంపై కొలువై ఉన్న పార్వతి దేవిని భక్తులు దర్శించుకుంటారు. ఇక్కడి నిరంతర గంగ ప్రవాహం కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భాగ్యనగరంతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు వస్తున్నారు. కాశీలో క్షేత్రంలో ఎంత మహిమ శక్తి ఉంటుందో ఇక్కడి కాశి బుగ్గ శైవ క్షేత్రంలో అంత మహిమ ఉంటుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కోరిన కోరికలు నెరవేరడంతో ఉన్నత స్థాయి అధికారులు సైతం కాశీ విశ్వేశ్వర స్వామిని తరించుకొని అభిషేకాలు చేయించడం ప్రత్యేక విశిష్టతగా నిలుస్తోంది.



# అనాథలు, నిరాశ్రయులకు 265వ అన్నదానం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర రాజధాని భాగ్యనగరంలో వివిధ ప్రాంతాలలో రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీదనే జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులను గుర్తించి ఆహారం అందిచామని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవకుమార్ తెలిపారు. ఈ నిరాశ్రయులకు ఆశ్రయం కలిపించి జీవనోపాధి పొందేలా కుటీరపరిశ్రమలను నెలకొల్పి స్వయం ఉపాధి పథకాలను చేపట్టితే నిరాశ్రయులులేని రాష్ట్రంగా మారుతుందని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు అఖిల్, ఇర్ఫాన్, హరీష్, సాయితేజ, నేహా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలందరూ సంతోషంగా వర్ధిల్లాలి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** కవాడిగూడలో నిర్వహించబడిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ దంపతులు మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీ.టీ.యూ.సీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పడిపూజ శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆ మణికంఠుని ఆశీర్వాదం ప్రతి ఒక్కరి మీద ఉండాలని ప్రార్థించారు.

